రవాణా సమాచార్

RAVAANA SAMACHAR

A TELUGU TRANSPORT MONTHLY



సంపుటి 4
సంచిక 10
అక్టోబరు
1961

रवाणा समाचार

సాలు చందా 3 రూపాయిలు

విడి ప్రతి 25 న.పై

ఫోను : 1111   పోస్టుబాక్సు : 399   తంతి : "ఎవర్గ్రీన్"

విల్లీసు జీపు, మిలిటరీ జీపు అండ్ ల్యాండ్‌రోవర్

కార్ల స్పేరుపార్టు స్పెషలిస్టులు

రాజు మోటార్ స్టోర్సు

ప్రకాశంరోడ్డు :: గవర్నరుపేట

విజయవాడ-2

For Safety

Protection

Prompt Settlement of Claims

Insure all your Motor Vehicles

With

The Motor Owners' Mutual Insurance Co., Ltd.

H. O:- BELGAUM

Branch Office:
27-6-58 upstairs,
Besant Road, Governorpet,
VIJAYAWADA-2
Grams: 'MOTORISIS' Phone: 1078

Regional Office:
334, Thumbuchetty St
2nd floor,
MADRAS-1
Phone: 47

సంపుటి 4

సంచిక 10

ఫోన్ నం

1187

రిజిష్టర్డ్ నెం.

A-103

రక్షాసమాచార్

ఆనరరీ ఎడిటరు :
శ్రీ యద్దనపూడి
రామబ్రహ్మం.
విజయవాడ.

ఎడిటర్ : జిల్లేపల్లి భాస్కరరావు.

శ్రీ ప్లవనామ సంవత్సర భాద్రపద బ॥ సప్తమి ఆదివారం 1—10—61

విజ్ఞాపన

చెప్పదలచుకొన్న విషయాన్ని వ్యాఖ్యాతల విషమదృష్టి తగిలి చెడిపోకుండా విపులంగా తమతమబుద్ధి సాగినట్లు చెప్పటం అందులోను వినయం, విధేయత, గౌరవం పూర్వాపర విమర్శనలాంటి ఎన్నో పరిశీలనలు ఆద్యంతాల వరకు గమనింపబడుతూ సాగితూగే విషయ ప్రాధాన్య విశేషమే విజ్ఞాపన అనవచ్చు

చెప్పదలచుకొన్న విషయ సారాంశం అవగతను చేసికొనిగాని అనుభవించిగాని తనకున్న ప్రజ్ఞానముతో చెప్పటం ఉపజ్ఞకు గీటురాయి.

ఇక విజ్ఞాపన అందుకొనే వాళ్ళుకూడ విజ్ఞాపన అందచేసేవారి పరిజ్ఞానాన్ని అవగతం చేసుకొని ముందడుగు వేయుటయొక్కటేగాక విజ్ఞాపనలోని విషయసారాంశం విపులంగా ఆకళింపు చేసుకొని ఆ పయిన పూర్తి పరిశీలన జరిపి అందులోని ఆర్తి గ్రహించి తనకున్న అవకాశంలో దానిని తొలగించేందుకు ప్రయత్నం జరిపి తీరాలి. లేకపోతే తనధర్మాన్ని తాను నెరవేర్చినట్టు సమర్థించుకోలేరు. ఎక్కువగా విజ్ఞాపనలు అందజేసే వారిలో స్వార్థరహితమైన బాధ్యతలకొఱకో బాగోగులకొఱకో ప్రయత్నాలు సాగటం గమనింపతగింది. ప్రత్యేకంగా యిలాంటి ప్రమేయాన్ని ముద్రించే విజ్ఞాపనల విషయముకంటే నైతిక

విలువకలిగి సామాన్య ప్రజాస్వామ్య దృష్టితో జనహితకరమైన విషయాలమీద అత్యంత శ్రద్ధతో పరిశీలన జరిపి పరమార్థాన్ని చేకూర్చ డానికి ప్రయత్నాలు జరుపకపోతే యీ ప్రజా రాజ్యంలో స్వధర్మనిర్వహణా భంగమే కాకుండా జనైకహితా విస్మరణ కాగలదు.

మూడవ ప్రణాళికా కాలంలో ఆర్థిక ఒడుదుడుకులమధ్య సాగే రోడ్డు రవాణా పరిశ్రమ ఆకాంక్షింపబడిన అభివృద్ధికి చేరకుండా అవినీతి చక్రంలో వక్రంగా సాగుతూ ఆ పరిశ్రమలోని వారికందరికీ అడుగడుగుకూ అభ్యంతరాలుకలిగి ముందుకు సాగలేకపోతున్నది. మోటారు వెహికిల్సు ఆక్టును అనువర్తించటంలో అధికారులుగాని వారి అనుయాయులుగాని చూపే లోపభూయిష్టమైన ఆచరణాను పద్ధతులవల్ల క్షణానికొక ఆర్డరు తయారై తలకొక పద్ధతి కల్పింపబడి దినదినగండమై పోతుంది.

ఎవరికివారు తమ అనుభవాల చరిత్రలోని మెరుగులంటూ వేరిచెప్పే ప్రవచనాల ప్రభావంవల్ల తలకొకదారి కాకతప్పదు. పరిశీలన జరుపలేని ప్రభువులు ప్రభుత్వ రంగంలో అధికారపు ఆసనాలలో వుండటంవలన గూడ అనుయాయకత్వం వహించేవారు రోజువారీ రొటీను జీవితంలోలేని మోజు కల్పించుకొని స్థితి, మతి పోల్పోయి కన్నీరు తుడిచే పద్ధతితో రోడ్డు రవాణా రంగమందున్న పరిస్థితిని కప్పిపుచ్చి అలక్ష్యంచేత తప్పుడు విషయాలకు దారులు కల్పించి, తప్పులుచేసే అవకాశాన్ని పురిగొల్పి తద్వారా స్వార్థచింతన స్వలాభాపేక్ష జీవిత ప్రక్రియగా సాగించుక పోతున్నారు. ఇది ప్రభుతనుగాని దాని తాలూకు అధికారులను గాని విమర్శించటంగా భావింపబడకుండా పరిశ్రమలోని అవకతవకలను అవగతంచేసే విజ్ఞాపనగా ఎత్తి గమనిస్తే పరిశ్రమాభివృద్ధికి నిరోధకంగా నిలచే విషయాలు గోచరింపగలవు. నిరోధకరమైన అడ్డంకులు తొలగించే ప్రయత్నాలు చిత్తశుద్ధితో సాగిస్తే పురోభివృద్ధి పుణికి పుచ్చుకోనచ్చు. తద్వారా నియమిత ప్రణాళికాధ్యేయం పొంది తీరగలము.

ముఖ్యంగా యీనాడు రాష్ట్రమంతటా రోడ్డు రవాణాకు సంబంధించిన ఆఫీసులలో కార్యకలాపాలు ఒకేరకమైన ధోరణిలో సాగటంలేదు. అంటే కార్యనిర్వాహకులకు ఒక రకమైన సూత్రావళి అనుసరించే అవకాశం లేకుండానైనా పోవాలి. లేక అనుసరణలో ఒక రకంగా పోయే అలవాటైనా వుండకుండా వుండాలి. పరిశీలిత పరిస్థితులలో ప్రజాసౌకర్యం కొఱకు పరిశ్రమదారుల బాగోగులు గుర్తింపబడుతూ ఉపయోగింపవలసిన విచక్షణ, ఉపజ్ఞ దుర్వినియోగ పరచబడుతున్నట్టు గమనింపబడటం సత్యదూరంగాదు.

చట్టబద్ధంగా సాగింపగలిగిన అనేక విధానములు సౌష్ఠవతరమైన పాలనాపద్ధతుల కాలవాలమై నప్పటికి వ్యక్తి స్వాతంత్ర్యంతోపాటు వ్యక్తుల అధికారపు హోదా ప్రదర్శించి పరిశ్రమ దారులను, పనివారిని, ప్రజలను అదుపులోకి తెచ్చుకోవాలనే స్వలాభాపేక్షవలన చట్టబద్ధమైన హక్కులనుండి అవకాశములనుండి

మసానీ కమిటీ మాటల్లో....కందార్థం

(గతసంచిక తరువాయి)

రోడ్లనుగురించి, రోడ్డురవాణాను గురించి సరియైన లెక్కలను సమగ్రమైన విషయాన్ని సేకరించే బాధ్యత రోడ్డురవాణాను గురించి విపులంగా సరియైన లెక్కలను చెప్పగలిగిన రాష్ట్రప్రభుత్వ మీనాడు లేదు. ఈనాడు ఆయాప్రాంతములందు వున్న అవకాశముల మధ్య రోజునకు ఒక్కొక్క రోడ్డురవాణా శకటము యెన్ని మైళ్లు తిరుగుతూ మైలునకు యెన్ని బండ్లవంతున తిరుగుతూ ప్రయాణము నకు యెన్నిమైళ్ళవంతున శకటములు నిలుప జేయవలెనో తెలుపుచూ ఆ యాప్రాంతమందలి రవాణా, ఒడుదుడుకులు తెలియజేసే సమగ్రమైన లెక్కల సేకరణ సిద్ధంగాలేదు. కాబట్టి రవాణా రంగమందు ప్రణాళికాభివృద్ధిశాఖ పై విషయాలకు సంబంధించినలెక్కలు ఖచ్చితంగా తయారుచేయించవలెను. ఈవిషయములుచూచే డిప్యూటీ కమీషనరు ఆర్థిక సిద్ధాంతములు రోడ్డురవాణా రంగమందు పూర్తిగా గ్రహింప గలిగి రవాణానిపుణుడై వుండవలెను. రాష్ట్రమందలి వివిధమైన ప్రదేశములందు అభివృద్ధి పథకాల కనుగుణంగా పెంచబడే రోడ్డు రవాణా లెక్కలను తగిన రీతిని ఖచితంగా తయారు చేసేందుకు సరిపోయే పనివారినికూడ ఈ డిప్యూటీకమీషనర్లకు యివ్వవలెను. ఈ లెక్కల సమగ్రపరిశీలన తెలిసి స్టేట్‌ట్రాన్సు పోర్టు అధారిటీవారు ఆయా ప్రదేశములందు అధికముచేయవలసిన బండ్లసంఖ్యను గమనింప వలెను.

(తరువాయి 6 వ పేజీలో)

(ఎడిటోరియల్ 4 వ పేజీ తరువాయి)

పరిశ్రమదారులను, పనివారిని, ప్రజలను దూరం చేయటానికి చేసే ప్రయత్నాలు గమనిస్తే దేశం ఏమైపోయినా, పరిశ్రమ దెబ్బతిన్నా, ప్రజలు హింస ననుభవించినా అనువర్తనాధికారులు పాలకవర్గము గీసే గీతలమధ్య సాగని వాడు శుంఠవ్యాడు మాత్రం కాడనే సిద్ధాంతాలు సాగటంమాత్రం మానవతకే దెబ్బ కాగలదు.

దొంగచలానాల కేసులు జరిగినైయన్నా పరిశ్రమదారుల ఆర్థిక పరిస్థితులు నానాటికీ రోడ్డు రవాణా రంగమందు డస్సి పోతున్నా యన్నా యీనాడు ప్రభుత్వంచట్టనిర్వహణాను వర్తనలో అవలంబించే అనైక్య సూత్రాను వర్తనయే కారణమనటానికి సందేహముండదు.

ఆంధ్రప్రదేశ్ రవాణా మంత్రిగారు తప్పక యితర అధికారులతోను పరిశ్రమదారులతోను సంప్రదింపులు జరిపి లోపభూయిష్టమైన అనువర్తనా విధానాన్ని సరిదిద్ది చట్ట నిర్వహణకు దారిచూపి దేశసౌభాగ్యాన్ని కాపాడగలరని ఆశిద్దాం"

♦♦♦

స్టేట్ ట్రాన్సుపోర్టు అథారిటీ.

స్టేట్ ట్రాన్సుపోర్టు అథారిటీయందు న్యాయశాస్త్రానుభవము కలిగిన అధికారి చైర్మెన్‌గా వుంటూ మరి యిద్దరు అనుబంధాధికారులు మెంబర్లుగాను యిరువురు అనధికార సభ్యులను చేర్చుకొని నడుపబడవలెను.

ట్రాన్సుపోర్టుకమీషనరు స్టేట్ ట్రాన్సుపోర్టు అథారిటీ అధ్యక్షుడుగా వుంటూ అనుభవము గడించిన సీనియర్ ఆఫీసరుగా వుండవలెను. ఆయనచే నియమితులైన మరియెవరైనను ఈ అథారిటీకి సెక్రెటరీగా వుండవచ్చును. కమీషనరు పూర్తి లాఘవము కలిగినవ్యక్తి కాకపోయినపుడు సెక్రెటరీనియామకము చేసుకొనే వారినికూడ స్టేట్ ట్రాన్సుపోర్టు అథారిటీ మెంబరుగా వేసుకొనవచ్చును అట్టి వ్యక్తి జిలా కలెక్టరు రేంక్‌లోగాని డిప్యూటీ కమీషనరు హోదాలోగాని వుండునట్లు చూడవలెను. అనధికార సభ్యులను పరిశ్రమలకు సంబంధించిన సంస్థలనుండి తీసుకొనవలెను. ఈ అథారిటీ కోరం పూర్తికావటకు యిద్దరు మెంబర్లు వుండిన చాలును. రైల్వేలతాలూకు రిప్రజంటేటివ్ ఈ అథారిటీవారియందు సభ్యుడుగా వుండకూడదు. పశ్చిమ బెంగాల్‌లో గుర్తింపబడిన ఒకానొక విషయమే దీనికి తార్కాణము. అదేమిటంటే అక్కడ రోడ్డురవాణా పూర్తిగా వెనుకబడి వుండటానికి కారణం అచటి అథారిటీ వారిపై రైల్వేమెంబర్లకున్న అధికారము, పలుకుబడి మాత్రమే కారణమయియున్నది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంకూడ యిట్టి పరిస్థితుల్లో . కల్పించుకొని బోర్డువారికి రోడ్డు రవాణా అభివృద్ధి పథకాన్ని ప్రజాక్షేమం కొరకు అభివృద్ధి చెందనీయకుండా ఆటంక పరచటానికి దోహదం రైల్వేల కారణంగా కల్పించడం అంత మంచిదికాదనికూడ చెప్పారు. స్టేటుట్రాన్సుపోర్టు అథారిటీలో రోడ్డురవాణా పరిశ్రమదారునకు స్థానంలేకపోవడంవల్ల రైల్వే తాలూకు మెంబరును రోడ్డురవాణాఅథారిటీకి మెంబరుగా తీసుకోవడం వుచితమయిన సంగతికాదు అంచేత ఈ కమిటీవారు రోడ్డు రవాణా అథారిటీలయందు రైల్వే మెంబర్లను సభ్యులుగాచేయమని సలహా యివ్వటం కేంద్ర మంత్రివర్గానికి తగదని గట్టిగా చెప్పదలచుకొన్నారు.

(సశేషం)

రవాణాసమాచార్

ఆంధ్రప్రదేశ్‌నందు తెలుగులో ప్రచురింపబడు ఒకే ఒక రవాణా సమస్యలకు సంబంధించిన మాసపత్రిక.

సంవత్సర చందా-	రు 3-00
విడిప్రతి-	న.పై 25

ఆంధ్రప్రదేశ్ యందన్ని
"హిగిన్ బాథమ్స్"
రైల్వే బుక్‌స్టాల్సులోను, లోకల్ బుక్‌స్టాల్సులోను దొరకును.

ఏజంట్లులేని ప్రదేశమందు ఏజంట్లు కావలెను.

'రవాణా సమాచార్'
విజయవాడ-2.

పెరుమాళ్ళ తిరునాళ్ళ ప్రయాణాలు

అవధూతమూర్తి, భక్త కులాలంకార

శ్రీ శుక యోగి

రచన : "శ్రీ సంగీత సాహిత్య కళానిధి" కేతవరపు రామకృష్ణశాస్త్రి

(గత సంచిక తరువాయి)

శుకయోగి యనన్య భక్తుడే కాక పరమ భాగవతుల కాచార్యుడు. గొప్ప వేదాంత శాస్త్ర ప్రవక్త. శంకరాచార్యుల యద్వైత సిద్ధాంతమునకు సంబంధించిన పరమ గురువులలో నొకడు. రాబోవు మన్వంతరములో శుకయోగి సప్తర్షి మండలములో నొకస్థాన మలంకరింపగలడు. ఆ యవధూతశిరోమణి సర్వకాల సర్వావస్థలయందు శ్యామసుందరుని దివ్యరూపమును జ్ఞానదృష్టితోఁ జూచుచు నా దేవుని లీలాగానమున మత్తుడై స్వేచ్ఛగా సంచరించుచుండును. పలుమారు లా మహానుభావుడు. యోగ్యత కల భక్తులకుఁ గన్పడి వారి నుద్ధరించినట్లు పురాణములలో వ్రాయబడినది.

శ్రీ శుకయోగియొక్క జననమును గురించి దేవీభాగవతములో నిట్లు వ్రాయబడెను. దానినిక్కడ వివరించుచుంటిమి.

కృష్ణద్వైపాయనుడు సరస్వతీ తీరమునగల నిజాశ్రమమునందుండి తపమొనరించుకొనుచుండ నొకనాడాశ్రమ ప్రాంతమునగల నికుంజము చాటున విహరించుచున్న సంతానవంతమైన శారికా మిథునమును గాంచి మనస్సు చలించుటచే పుత్రవాంఛ కలిగెను. హృదయమున గల్గిన యుద్రేకము నాపుకొనజాలక వేదవ్యాస మహర్షి మేరుపర్వత శిఖర ప్రాంతమునకేగి పుత్రార్థియై దీర్ఘకాలము తపంబొనర్చెను. అతని తపమునకు మెచ్చి పరమేశ్వరుఁడు ప్రత్యక్షమై వ్యాసమహర్షీ! నీ యభిమతమును గ్రహించితిని. నీకు పంచభూతమయుఁడును, బ్రహ్మనిష్ఠుఁడునగు కుమారుడు కల్గునని వరమిచ్చి యంతర్థానుఁడయ్యెను.

వ్యాసుఁడు సంతృప్త హృదయుడై యాశ్రమము జేరుకొనెను. కొంతకాలమైన పిదప వ్యాసుడొక యాగము జేయసంకల్పించి యాగోపకరణముల నన్నింటిని సమకూర్చుకొనెను. ఆహ్వానింపబడిన ఋత్విక్కులందరును వచ్చి సన్నాహముల నొనర్చిరి. ద్వైపాయనుఁడరణియం దగ్ని మథన మొనర్చుచుండెను. తత్సమయమున నచ్చోటికి ఘృతాచియను నచ్చరలేమ యాగము జూడ నరుదెంచెను. వేదవ్యాసుడా యప్సరాంగనను జూచిన వెంటనే సంచలిత మనస్కుడై యామెనే చూచుచుండెను. ఘృతాచి మహర్షి యొక్క చిత్తవికారమును గ్రహించి మునులతో వ్యవహారము తామసాముతోఁ జెలగాటలని తలంచి తనకెట్టి కీడుమూడునో యను భయమున శుక

రూపమును ధరించి ఆ ప్రాంతమందున్న వృక్షశాఖంపై తిరుగు చుండెను.

వ్యాసు డగ్ని మథనము గావించుచున్నను నాతని మనస్సు కామమోహితమై యుండుటచే నా మహాత్ముని తేజస్సు స్ఖలితమై యరణిలోఁ బడెను. తదనంతర మా యమోఘ వీర్యమొక బాలక రూపమును ధరించెను. శుకమును జూచుచుండగ రేతస్ఖలనమైన కారణమున నా బాలునకు శుకుడను పేరు వచ్చుటయే కాక నతని యాకారమందు కొన్ని శుక లక్షణములు కూడ కానవచ్చుటకిదియే కారణమని పురాణములలో వ్రాయఁ బడెను. భూపతనమగుటయే తడవుగ బాల రూపమునందిన యా శుకున కాకసమునుండియే దండకమండలువులు వచ్చెను. జన్మతః విరాగియైన శుకుడు తండ్రియైన వేదవ్యాసుని దగ్గరనే సకల వేద వేదాంగ వేదాంతాది శాస్త్రముల నభ్యసించెను. తదుపరి వ్యాసుడు కుమారుని ముక్తి మార్గావలంబనమునకును, బ్రహ్మవిద్యానుభూతికిని, సందేహములను నివృత్తించు కొనుటకును జనకుని దగ్గరకు బంపెను.

శుకుడు హిమశైలముదాటి భారత వర్షాంతర్గతమైన మిథిలా నగరముంజేరి జనక మహారాజుయొక్క మందిర ద్వారముకడ నిలువబడెను. ప్రపంచకాతీతుడైన యా బాలుడు సమస్తము జూచుచున్నను తనకు సంబంధములేని విధముగ బ్రహ్మవలోకన కుతూహలుండై నిలిచియుండెను. ద్వార రక్షకుల కా బాలకుని ప్రవర్తన మతివిచిత్రముగ గన్పట్టుటచే యాతని రాకను మహారాజున కెఱింగించిరి.

జనక మహారాజు శుకుని సగౌరవముగ లోనికిం గొంపోయి యాతని నిశ్చల వైరాగ్యము, చిత్తస్థైర్యము, అంతర్లీనముతోఁ గూడిన ఆత్మశుద్ధి మొదలగు లక్షణములను బాగుగ బరీక్షించిన పిదప బ్రహ్మ విద్యా విధానమంతయు శ్రుతపరచెను. అనంతర మాశ్రమ ధర్మములను గూర్చి యుపన్యసించి, వాడై గృహస్థాశ్రమము యొక్క గొప్పతనమును మనుష్యునకు ద్వితీయాశ్రమముతోగల యావశ్యకతను దెల్పి దారాపరిగ్రహణ మొనర్పవలయునని బోధించెను.

ఇంతకు ముందొకమారు భార్యా పరిగ్రహణమును గూర్చి తండ్రియైన వ్యాసునితో వ్యతిరేకవాద మొనర్చిన శుకునకీమారు జనకుడు చెప్పిన సూక్తు లంగీకృతములగుటచే స్వస్థానమును జేరినపిదప "పీవరి" అనుకన్యను వివాహమాడెను. ఆమెవలన శుకునకు కృష్ణుడు, గౌరప్రభుడు, భూరి, దేవశ్రుతుడు అను పేర్లుకల నల్వురు కుమారులును "కీర్తి" అను కన్యకయును జనించిరి.

జనకమహారాజు దగ్గరనున్న సమయములో జరిగిన శుకునకు సంబంధించిన యీ క్రింద వివరించిన గాథయొకటి లోకప్రసిద్ధముగ శ్రుతమగుచున్నది. జనకుడు నిర్వహించుచున్న రాజ్యవ్యవస్థ పరిపాలనము దుష్టశిక్షణాది కార్యక్రమము భార్యతో సంసారధర్మమును నిర్వర్తించుట మొదలగు లక్షణములను జూచి రాజేంద్రా! నీవు విదేహుడవనియు యోగసిద్ధికల బ్రహ్మనిష్ఠుడవనియు చెప్పి మాతండ్రిగారు నన్ను నీ సమీపమునకు బంపియున్నారు. నీ యుంకి నీవాచరించెడి ప్రతిదిన కార్యక్రమమును జూడ నీకు విదేహత్వ సిద్ధి యెట్లు కలిగినదో నాకు బోధపడలేదు. బ్రహ్మ విద్యానుభవజ్ఞాన సిద్ధికై నీయట్టివాని దగ్గరకు బంపుటలో మా తండ్రిగారు పొరబడిరేమోయను సందేహము కల్గుచున్నది."

అని పలుక జనకుఁడప్పటికేమియు మాటాడక మరునాడు రాజదర్బారునకొక నాట్యాంగనను పిలిపించి శిరముపైనొక జలపూరితమైన భాండమును నిరాధారముగ నుంచుకొని నృత్యముజేయు నాజ్ఞాపించెను. రాజాజ్ఞ ననుసరించి యా నటి శిరమున జలకుంభము నుంచుకొని పాడుచు నాడుచు నాట్యప్రదర్శన మొసగుచుండెను. జనకుఁడా దృశ్యమును శుకునకు చూపి యిట్లనెను.

"శ్లో॥ పుంఖాను పుంఖ విషయేక్షణ తత్పరోఽపి
బ్రహ్మావలోకన విధేన జహాతిధీరః
సంగీతవాద్యలయతాన వశంగతాపి
మౌళిస్థకుంభ పరిరక్షణ ధీర్నటీవ"

భావము:- నాట్యాంగన రాజసభలో నాడుచు పాడుచు తాళానుగుణ్యముగ నృత్యప్రదర్శన మొనర్చుచు సభ్యుల కానందము నిచ్చుచున్నను తనలక్ష్యమును దృష్టిని శిరమున గల జలభాండముపై నిల్పి దానిని క్రిందబడకుండ నెట్లు కాపాడుకొనునో అదేవిధముగ ధీరుడైన గృహస్థు సంసారమునకు సంబంధించిన యెన్ని లౌకిక విషయములను జూచు

చున్నను బ్రహ్మావలోకన విధియందే తనలక్ష్యమును నిల్పి యుంచును. ఇతర విషయములతనికి స్వప్న తుల్యములుగ నుండును."

కనుక ఓ మునికుమారా! నా రాజ్యపాలనముకూడ నట్టిదే. బ్రహ్మనిష్ఠునకు గృహస్థాశ్రమము స్వప్నప్రాయము. అది యేయాశ్రమమున నున్నను సుస్థిరమైన తత్త్వదృష్టి యుండినచో నతనిని సంసృతి బాధలంటవు." అని పల్కగా శుకుడు సందేహరహితుడై తిరిగివచ్చి వివాహితుడయ్యెనని పురాణములలో నున్నట్లు పెద్దలు చెప్పుచున్నారు.

శుకుడెచ్చటనున్నను గోదోహనకాలముకన్న నెక్కువ కాలముండడు. మార్గమధ్యమున నెవ్వరే ప్రశ్నమునడిగినను సమాధానము చెప్పియే పోవుచుండును.

పరీక్షిత్తుయొక్క ప్రాయోపవేశ వృత్తాంతమును విని యచటికేగి దినసప్తకములో నతనికి శ్రీమద్భాగవతమును విన్పించి ముక్తుని గావించెనని వెనుకనే వ్రాయబడెను.

శుకదేవుడొకనాడు తండ్రికడ వేదాధ్యయనము చేయుచుండ వాయువిజృంభణము కలిగెను. ఆ సమయము మధ్యయన కాలమని పల్కి వ్యాసులు స్నానమున కరిగెను. ఆ సమయమున నారదుడరుదెంచి శుకునకు పెక్కు విజ్ఞాన సిద్ధాంతముల నుపదేశించి కర్తవ్యము తెలుకపరచి వెడలిపోయెను. శుకుడు వెంటనే సంసారమునువదలి సర్వసంగత్యాగియై యంతరిక్షమున కెగసి కైలాస శిఖరముం జేర బోవును నదీనద్యుతరువృక్షాదులం గాంచి మాతండ్రి వెనుక నుండి పిలువవచ్చి కేకవైచినచో మీరందరును కలిసి మాటపలుకవలయునని చెప్పి కైలాస శిఖరముంజేరి యట కొంతకాలము నిర్వికల్పధ్యాన నిష్ఠలోనుండి పిమ్మట నాకసమున కెగసి పంచభూతములలో గలసిపోయెను.

శుకుడు వెడలిన తరువాత వ్యాసుడువచ్చి పుత్రవియోగమును సైపజాలక కన్నుల బాష్పములు కారుచుండ శుకా! యని కేకవైచుచు బోవుచుండ మార్గమధ్యమున శంకరుడు ప్రత్యక్షమై "కృష్ణద్వైపాయనా! శుకునకై యేలవగచెదవు? అతడు బ్రహ్మజ్ఞుడగుటచే ఎవరికి నందని పదవి నందెను. పంచభూతమయుడగుటచే నతనియాత్మ పంచభూతములలో గలసి పోయెను. అతనింగూర్చి విచారింపకుము"

అని పల్కెను. వ్యాసుడు శివునిపదముల బడి తనయుని జూడక నా మన మూరట జెందదు. అనుగ్రహింపుమని ప్రార్థింప శివుడు వేదవ్యాసా! చింతింపకుము. నీ కుమారుని ప్రతిబింబము నీకెప్పుడును పార్శ్వవర్తియై కన్పడుచుండును. దానిం జూచుచు మనశ్శాంతిని బొందుమని పల్కి శంకరు డంతర్ధానుడయ్యెను. వ్యాసుడు వెనుకకు తిరిగి నిజాశ్రమమును జేరుకొనెను.

శుకయోగి జననమును గురించి భేదాభిప్రాయములున్నవి. కల్పభేదముల ననుసరించి యన్నియును సత్యములేయని ప్రాచీనులచే నంగీకరింపబడెను.

సచ్చిదానంద స్వరూపాయనమః॥



హిందూదేశంలో పనివారి విద్యావిధానము

ప్రజాస్వామ్య సిద్ధాంతపు సాంఘికాచార పురోగమనంతో మనదేశం, ఈనాడు పంచవర్ష ప్రణాళికల నమూనా పరుస్తూ అందుకోదగిన అభ్యున్నతిని పొందుతూంది. తద్వారా పారిశ్రామిక పురోభివృద్ధికూడ దేశంలో విస్తృతంగా సాగిపోతున్నది. అందుచేత పారిశ్రామిక పురోగామిక దేశాలలో పరిశ్రమల యందలి పనివారల పాత్ర చాల ఉత్కృష్టమైనది. కాబట్టి సమర్థవంతమైన కార్మిక సంఘ స్థాపన తద్వారా కార్మికుల సమస్యలను సమగ్రంగా సక్రమంగా పరిష్కరించుకొనేందుకు తగిన విధాన స్థిరీకరణ అవశ్యకమెంతేని కలదు.

మనదేశంలో కార్మిక సంఘాలు మంచినాయకత్వము లేకను తగిన ఆర్థిక స్తోమత లేకను యింకా శైశవదశలలోనే వున్నాయి. అందుచేతనే లోగడ సమ్మెలు, తాళాయింపులు పరిశ్రమ రంగమందు సాగి పనివారల పరిష్కార సమస్యలకు కొంతవరకు అవరోధమును కల్పించి వారి ప్రవర్తన పట్ల సక్రమపద్ధతిని ఋజువుచేయలేక పోయినవి. సరియైన నాయకత్వములేని కార్మిక సంఘాల ప్రమేయం ఈ నాటికి పరిశ్రమ రంగంలో తగ్గలేదు. దీనికి పరిశ్రమదారులకు పనివారికి మధ్యసరియైన అవినాభావత పరస్పరంగా లేకపోవటమే కారణము-చాలమంది పరిశ్రమయందలి పనివారు చదువురానివారై యుండుటవలన కార్మిక సంఘాల నిర్మాణంలో స్థాయీ భావము, స్తోమతు, సంఘీయత, కుదురుబాటు కల్పించుకొనలేకుండ వున్నారు. అందుచేత భారత ప్రభుత్వంవారు అనుభవజ్ఞుల సలహా సంఘాన్ని ఒకదానిని నియమించి దానివలన కార్మిక సంఘములందలి ప్రతినిధులకు సంఘములు నడుపు విధానమందును కార్యకలాపముల నిర్వహణయందును సంఘ స్తోమతుకు తగిన స్తోమతు చేకూర్చుకొనుటయందును నవీన పద్ధతులను నేర్పు విధానములను గమనింపజేసినారు. అంతేకాక కార్మిక సంఘములలోని మెంబర్లందరు పరిశ్రమదారు[illegible] [illegible]న బాంధవ్యము, సంబంధము యేర్పరచుకొను పద్ధతులను సంఘ కార్యకలాపములందు పాల్గొను విధాన[illegible] [illegible]నించినారు. అంతేకాక పరిశ్రమదారుల ప[illegible] [illegible] పోవుచు పనివారి హక్కులకు దెబ్బతగలని [illegible] [illegible] శ్రమలు ఆగిపోకుండ చూచే విధానాన్ని పనివారికి, పరిశ్రమదారులకు తగాయిదా కాలమందు అనుసరింపదగిన పద్ధతులను గమనింప జేసినారు. పై విషయాలను ఆధారంగా జేసికొని అనుభవజ్ఞుల సలహా సంఘం చేసిన సూచన ప్రకారం భారత ప్రభుత్వము పనివారి విద్యా విధానమునకు ఒక కేంద్రసంస్థను యేర్పరచినారు. ఇందు పరిశ్రమదారుల తరఫున, పనివారి తరఫున, ప్రభుత్వం తరఫున, విద్యాశాఖవారి తరఫున కొంతమంది మెంబర్లుచేరి పనిచేయుచుందురు. పెద్ద పెద్ద పరిశ్రమలున్నచోట స్థానిక సంస్థల నేర్పాటుచేసి రీజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు నొకరిని నియమించి ఆయిదారుగురు అసిస్టెంటు అడ్మినిస్ట్రేటర్ల సహాయంతో పనివారికి కార్మిక సంఘములను నిర్మించుకొనుటయందును, నిర్వర్తించుకొనుటయందును తగిన విధానములను బోధింప జేయుచున్నారు. ఈ స్థానిక సంస్థలద్వారా నడుపబడే పనివారి విద్యాతరగతులలో ఇరవై ఐదుగురకు తగ్గకుండ పనివారిని చేర్చుకుంటారు. ఇందు పదమూడు వారములు నూటయిరవై క్లాసులలో ముఖ్యవిషయాలమీద అనగా కార్మిక సంఘీకరణ పారిశ్రామిక సంబంధము పనివారిచట్టము, క్రమశిక్షణ పరిశ్రమల ఉత్పత్తి, అందుకు తగిన ప్రణాళికల సమకూర్పుట మొదలైన విషయములయందు నేర్పరితనము కలుగజేసెదరు. ఇంతేకాక కుటుంబ నియంత్రణ, పరిశ్రమారోగ్యము మొదలగువానియందు పనివారికి అనుభవం కల్పించబడును. ప్రాంతీయ భాషల్లో పెద్ద పరిశ్రమ[illegible] స్థలములందు పనివారిని కలగట్టి యిట్టి విషయములు బోధించుటవలన పనివారికి పరిశ్రమదారులకు మధ్యకలుగబోయే తేడాలను ఆవేశంతో కాక అర్థంచేసుకొని పరిష్కరించుకొనే అవకాశంవుంది. పై విషయాలపై పనివారు చర్చలు జరుపుతూ అనుభవాన్ని గడించేందుకు సెమినార్ల ద్వారా, ఫిలిముల డ్రామాద్వారా ప్రచారవ్యాప్తి కలిగించి అనుభవ సావకాశాన్ని పెంచుకొని ఆదర్శప్రాయమైన [illegible] పొందేందుకు వీలుగా భారత ప్రభుత్వము ఈ విద్యాసంస్థలకు పూర్తిదోహదము కలుగజేసి [illegible] చేయుచున్నది.

బల్గేరియన్ కథానిక్

వీలునామా

రచన : ఇవాన్ ఓస్ట్రికోవ్.

బ్లగోయ్ తన చేతిలోవున్న కాగితం మడత విప్పి మళ్ళీ మళ్ళీ చదివేడు అతను తన కళ్ళను తనే నమ్మలేక పోయాడు. అది చాల పాతబడి పోయిన కాగితం. తెలుపురంగుపోయి పసుపు రంగు వచ్చింది. కాగితపు చివరలు చిరిగి పోయాయి దస్తూరీ బాగుంది. పాతదై పోవడం వల్ల సిరారంగు మాసిపోయింది. కాని వ్రాత చదవడానికి స్పష్టంగానే వుంది.

స్టోయన్ దోయితోవ్, ఉరఫ్ బౌర్గాజియా తన యావదాస్తినీ గీనాత్రైచోవా బ్లగోయే వాతు ఆమె పిల్లలకూ యిచ్చివేసినట్లు ఆ వీలు నామాలో వుంది. విల్లు వ్రాసినవాని ఆస్తి వివ రాలున్నాయి - పొలం, పచ్చిక బయళ్ళు, ద్రాక్షతోటలు, అడవి అనేకంగా పొలాలు.

బ్లగోయ్ ఆ కాగితాన్ని జాగ్రత్తగా ప్రక్కనుబెట్టి ఆలోచిస్తూ సిగరెట్టు వెలిగించాడు పాతపెట్టెలో ఏదో వస్తువకోసం వెదక డానికని మిద్దెమీద కొచ్చాడు. దేనికోసమో ఇప్పుడు మరచిపోయాడు. అవును జ్ఞాపక మొచ్చింది. తన జననపత్రం కోసం క అదెక్కడా, కనబడలేదు. దానికి బదులు ఈ కాగితం దొరికింది. ఇలాంటి వీలునామా వున్నట్టే అతని గత ముప్పయి అయిదేళ్ళనుండీ తెలీదు. అతను మళ్ళీ ఆకాగితం తీసి దానిమీది తేదీ చదివేడు. అవును, ముప్పయి అయిదేళ్ళయింది.

బ్లగోయ్‌కి కోపంతో వళ్ళు వణికింది-ఏదో తెలియని బాధ గుండెల్లో బల్లెంలా గుచ్చుకుంది. ఒళ్ళంతా చెమట పట్టింది. అతను పిడికిలి బిగించి, పళ్లు కొరికేడు. అయితే బౌర్గాజియా కొడుకు తన తల్లిని యిందుకే చంపేశాడన్న మాట వాడు తన తల్లిమీద గుర్రపు బండిని తోలి చంపేశాడు. గుర్రాలు బెంకివే, అందుకనే గ్రామస్థులంతా అది కేవలం ప్రమాదం అనుకున్నారు. అందుకనే కోర్టుకూడా తక్కువ శిక్షే వేసింది-ఒక ఏడాదిశిక్షే వేసింది-ఒక ఏడాది ఖైదు, అంతే- పొలంచేసే దాసిని భూస్వామి గుర్రాలుతొక్కేస్తే ఎవరికి కావాలి? వాడికీ వీలు నామా గురించి తెలుసు.

"అమ్మా, అమ్మా!" అంటూ బ్లగోయ్ మూలిగేడు. కోపంతో పళ్ళు కొరికాడు. పిడికిలి బిగించి పైకెత్తాడు. ఈ బలమైన చేతితో మనిషిని చంపగలడు.

తన తల్లి తన కళ్ళముందే చనిపోయింది. నిస్సహాయంగా చూస్తూ నిలబడ్డాడు తాను.

కాని ఆరోజుల్లో తాను చేయగలిగిందేమిటి! అప్పటికి తన వయస్సు పదేళ్ళు. వసంతకాలంలో బౌర్గాజియా జబ్బుపడ్డాడు. అది రెండవసారి మంచమెక్కడం. ఆ లావుపాటి వృద్ధుడు కదలకుండా మంచంమీద పడుకున్నాడు- నోటంట మాటరాదు. అతని కొడుకు గుర్రాలు తన

పొలం పనిమనిషిని చంపివేసిన మర్నాడే అతను చనిపోయాడు - భయంవల్లనో లేకపోతే అతని కొడుకు అతణ్ణికూడా చంపేశాడో మరి. దురాశతో కూడిన తోడేళ్ళు వారు. వాళ్ళిద్దరూ తగువులాడుకుంటే తన తల్లిని ఎందుకు చంప వలసి వచ్చింది? ఎందుకని?

బార్గ్లాజియా తన కళ్ళముందు మెదులు తున్నాడు. లావుగా పెద్దమీసాలు; ముడిగుడ్లు వాడూ. తన తల్లి భూస్వామి చేతిని ముద్దుపెట్టు కోమని తనతోనూ, తన అన్నతోనూ చెప్పింది. వాడు మంచివాడట. అనాధలను ఆదరించాడట.

అతని కొడుకు జైలునుండి తిరిగివచ్చి వెం టనే బ్లగోయ్‌నీ అతని అన్ననీ పొలంనుండి గెంటివేశాడు. తన అన్న పట్టణానికి పోయి ఒక చెప్పులుకుట్టేవాని వద్ద పనికికుదిరేడు. మూడేళ్ళ పాటు చెప్పులు మరమ్మత్తు చేశాడు. అతని ఊపిరితిత్తులు పాడై క్షయవ్యాధి అంకురించింది. బ్లగోయ్ గ్రామంలోనే వుండిపోయి, వ్యవసాయ కూలీగా పనిచేసేవాడు. ఒకరోజున చెప్పులు కుట్టే వాని వద్దనుండి, తన అన్న చనిపోయి నట్టూ, శవాన్ని పాతిపెట్టడానికయిన ఖర్చులు అతని స్నేహితులు చెల్లించినట్టూ తెలుపుతూ ఉత్తరం వచ్చింది. ఆ ఉత్తరం తనకు ఇంకా జ్ఞాపకముంది.

బార్గ్లాజియా కొడుకు తండ్రివంటివాడు కాడు. వాడు పొట్టిగా సన్నగా వుండేవాడు. కళ్లు మాత్రం తండ్రి కళ్ళలాగే దొంగకళ్లు. కాంతితో నిగనిగలాడేవి. అతడు పట్టణంలో తెల్లవార్లూ పేకాట ఆడేవాడు. తాగి తంద నాలు ఆడేవాడు. ఆ తాగుడువల్లే చచ్చి పోయాడు.

తనతల్లినీ అన్ననీ చంపినందుకు వాడిమీద బ్లగోయ్ పగతీర్చుకోకుండానే వాడు చచ్చి పోయాడు. నిజానికి తన అన్న చనిపోడానికి కూడా వాడే కారణం. ఎందుకంటే, బార్గ్లా జియా తన యావదాస్తి గీనా త్రైచోవాకూ ఆమె పిల్లలకూ యిచ్చివేసినట్లు విల్లులోవుంది కదా.

ఈ వీలునామాలోని యీ వాక్యానికి అర్థం యిప్పుడు తెలిసింది తనకు. అతనా వీలు నామాను మళ్లీ మళ్లీ చదివేడు.

కాబట్టి ఇప్పుడు తాను అంటే బ్లగోయ్ త్రైచోవ్, బార్గ్లాజియా పొలాలన్నిటికీ ద్రాక్ష తోటలకూ, పచ్చిక బయళ్ళకూ — మొత్తం రెండువందల ఎకరాల భూమికీ యజమాని అన్నమాట. తనకు తెలియకుండానే అతడు దేశ మంతటిలోకీ భాగ్యవంతుడు-కాని పిడికెడన్నం కోసం అనేక సంవత్సరాలపాటు ఎముకలు విరిగే టట్లు కష్టపడ్డాడు.

అతను జాగ్రత్తగా ఆ కాగితాన్ని మడత పెట్టి జేబులో పెట్టుకున్నాడు. అతను మెల్లగా మెట్లు దిగి క్రిందికి వచ్చాడు. అతనికెక్కడా ఏమీ మార్పు కనిపించలేదు. కాని తనే ఎక్కడ నుండో కొత్తగా అనేక విషయాలు తెలుసుకుని వచ్చినట్లు అనిపించింది.

అతని భార్య వంట చేస్తున్నది.

"ఆ మిద్దెమీద యింతసేపు ఏం చేస్తు న్నావు?"

"అబ్బే ఏమీ లేదు."

తన కోడలు కిటికీ ప్రక్కన కూర్చుని రవిక కుట్టుకుంటూంది. ఆ యువతి కళ్ళపై కెత్తి

చిరునవ్వు నవ్వింది. బ్లగోయ్ కూడా చిరునవ్వు నవ్వాలనుకున్నాడు. కాని అలా చేయలేదు.

ఆ యువతి లేచి భోజనాలకు ఏర్పాట్లు ప్రారంభించింది. కూనిరాగం తీస్తూ ఆమె మెల్లగా అతని వద్దకు వెళ్ళి కోపం నటిస్తూ, "మామయ్యా, మీరొచ్చి ఇంటికొస్తే చెవులు నులివేయ్! చూశావా. ఎంత ఆలస్యం అయిందో మేము కొత్తగా పెళ్ళి చేసుకున్నాం గదా! ఇలా ఆలస్యంగా వస్తే ఎలా చెప్పు!" అని మెల్లగా చెవిలో చెప్పింది. వెంటనే నవ్వుకుంటూ పెరట్లోకి వెళ్ళిపోయింది.

అత్తగారికి ఏదీ బోధపడలేదు. ఆమె అటునుంచి యిటు తిరిగి చిరునవ్వుతూ. జాత్తిగా చిన్నతనం" అన్నది. అప్పుడే ఆమె బ్లగోయ్ కళ్ళలోకి చూసింది.

"ఏమిటలా వున్నావ్ వడదెబ్బతిన్నవాడిలా నీరసంగా కనిపిస్తున్నావేం!" అన్నది.

ఏమీ లేదన్నాడు బ్లగోయ్. అతడు కిటికీ వద్దకు వెళ్ళి, ఆలోచిస్తూ నిలబడ్డాడు. ఇదంతా నిజమేనా! అతను నమ్మలేక పోతున్నాడు. అవును ఇది నిజం కాదు.

ఆ రాత్రి బ్లగోయ్‌కి నిద్రపట్టలేదు. అతను పక్కమీద అటూ ఇటూ కదిలి; నిట్టూర్పు విడిచాడు. పళ్ళుబిగించి లేచి కూర్చున్నాడు; మెల్లగా లేచి బట్టలు వేసుకున్నాడు. అతని భార్యకు మెలుకువ వచ్చింది.

"ఎక్కడికెల్తున్నావ్?"

"సిగరెట్టు కాల్చుకోడానికి"

"ఇలాగే ఆరోగ్యం చెడగొట్టుకోవడం"

అతను వీధిలోకి వెళ్ళేడు. గ్రామమంతా నిద్రపోతూంది. అంతా నిశ్శబ్దంగావుంది. మిడతలు మాత్రం అరుస్తున్నాయి. ఆ రాత్రిపూట చంద్రుడు ఆకాశంలో నిగనిగలాడుతూ బంగారపు ముద్దలావున్నాడు అతను అవరణ గేటు మూసి గబగబ నడిచాడు.

అతడు గ్రామందాటి కొంత ఎక్కాడు. వేసవి రాత్రి చల్లగా నిశ్శబ్దంగావుంది. పొలాల లోంచి గడ్డివాసన వస్తూంది ధాన్యం చేలు బాగా ఎదిగాయి. అవి ఎత్తుగ నిటారుగా నిలుచుని వున్నాయి

బ్లగోయ్ ఇంకా అలానడుచుకుంటూ వెళ్లేడు. పొలాల మధ్యలో నాలుగు చెట్లున్నాయి, అక్కడనుండి బొగ్దాజియూ పొలాలుండేవి. ఇప్పుడో! అవన్నీ సహకారక్షేత్ర యాజమాన్యంలోకి వచ్చాయి ఎక్కడా కంచెలుగాని గట్లుగాని లేవు.

వాతావరణం బాగా చల్లబడింది అది సాధారణంగా మంచు కురిసేవేళ బ్లగోయ్ చుట్టూ ఒకసారి కలయజూశాడు. అంతక్రితం రోజు తాను క్షేత్రం అధ్యక్షునితో కలసి యీ పొలాల్లోంచే వచ్చేడు. ఇక్కడే తన దళం పని చేసింది కూడాను. హెక్టరు ఒక్కంటికి ఎంత ధాన్యం వస్తాయ్ తన దళం అంచనాలు వేసింది. ఈ పొలాలు బొగ్దాజియూవన్న విషయం అతని కెప్పుడు జ్ఞాపకమే లేదు.

కాని ఇప్పుడీ పొలాలే యింకోకలాగ కనిపిస్తున్నాయి. ఈ మార్పుకు ఏమిటి కారణం! తాను వీలునామా చదవడమేనా! అతడు జేబులో చెయ్యిపెట్టి కాగితం పైకి తీశాడు. ఈ కాగితం తనకీ పొలాలను యిచ్చివేస్తుందా? కాని అది వాటిని తన కెందుకివ్వాలి! ఈ పొలాలన్నీ తనవే అయినప్పుడు ఒకరు తన

కిచ్చేదేమిటి? రోగగ్రస్తమైన ఆ భూస్వామి చేతిని తాను ముద్దుపెట్టుకోవాలని యిప్పుడెవరనగలరు? ఎవరూ అనలేరు. తాను, బ్లగోయ్ త్రైచెవ్, యీ పొలాలన్నిటికీ అధిపతి. తన కొడుకూ కోడలూ నిద్రపోతున్న తెల్లటి ఇంటికి తాను యజమాని. బొర్గాజ్లియా చనిపోయాడు. అతని వీలునామాకూడా అంతే. ఈ కాగితానికి కూడా ప్రాణంలేదు. ప్రాణరహితమైనది బతికున్న దానికంటే బలమైన దెన్నడూ కాదు. ఇది జీవిత సత్యం.

బ్లగోయ్ తనలో తాను నవ్వుకున్నాడు. అతడు ఆ వీలునామాను ముక్కలుగా చించి పారేశాడు. ఎంతో సంతోషంగా చించి వేశాడు. అతడు ఆనందాతిరేకంతో "ఓహో హో-" అని కేక వేశాడు.

దూరంనుండి "ఆహా... హా-"అనే కేక జవాబుగా వచ్చింది. బహుశా కాపలాదారుడు అయివుంటాడు. దళనాయకుని గొంతుకు విని జవాబిచ్చి వుంటాడతను.

తెలతెలవారుతోంది. చంద్రుడు వెలవెల పోతున్నాడు. బ్లగోయ్ గ్రామంవేపు నడక సాగించాడు. అతనితో బాటే ఆకాశంలో చందమామకూడా నడుస్తున్నాడు. గ్రామంలో ప్రవేశించేసరికి తూరుపు బాగా కాంతివంత మయింది. అతను గబగబ అడుగులు వేశాడు. అప్పుడే పొలాలలోంచి బళ్ళు చప్పుడు చేసుకుంటూ వస్తున్నాయి. గ్రామంలో జీవితం కలకల లాడుతూంది.

ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ రూల్సు

(గతసంచిక తరువాయి)

15. డ్రైవర్లు ఇచ్చే సిగ్నల్సు: (1) ఈ దిగువ పొందుపరచబడిన సిగ్నల్సు రోడ్లపై బండ్లు నడిపేవారు అనుసరించాలి. ఎడ్లబండ్ల డ్రైవర్లు మాత్రం వీనిని గుర్తింపక పోయినను ఫరవాలేదు.

(ఎ) బండిని పరుగు తగ్గించి ఆపునపుడు ఆబండి డ్రైవరు తన కుడిచేతిని బండికి కుడిప్రక్కగా పొడుగున సాచి అరచేయి భూమివైపు చూచునట్లు వుంచవలెను. ఆ విధముగ చేతిని ఆడించుచు అనేక పర్యాయములు చేయుచుండవలెను. ఇట్లు ఈయబడు సిగ్నలును యితరబండ్ల డ్రైవర్లకు పూర్తిగా గోచరించులాగున చేయుటవలన వెనుకనున్న డ్రైవర్లు జాగ్రత్త తీసుకొనగలరు.

(బి) పరుగెత్తుబండిని ఆపునపుడు బండి డ్రైవరు బండికి కుడిప్రక్కనుండి తనకుడిచేతిని నిటారుగా పైకిలేపి అరచేయిని బండి ముందు భాగమునకు వుంచవలెను.

(సి) పరుగెత్తు బండిని కుడిప్రక్కకు నడుపునపుడు కాని, మరొకబండిని దాటి వెళ్ళుటకు కుడిప్రక్కకు రోడ్డుమీద పోవునపుడుకాని ఆ బండి డ్రైవరు తన కుడిచేతిని పొడవుగా సాచి అరచేతిని బండి ముందు భాగమునకు చూచులాగున వుంచవలెను.

(డి) పరుగెత్తు బండి ఎడమప్రక్కకు పోదలచినపుడు బండిలోని డ్రైవరు తన కుడిచేతిని బయటకుసాచి చేతిమాపుడు వ్రేలిని చేయిదిగువ భాగమునుండి పైకి చూపుచు సిగ్నలు చూపవలెను.

(ఇ) రోడ్డుపై పరుగెత్తుబండి డ్రైవరు తన వెనకవచ్చు బండ్లను తనను దాటిపొమ్మని చెప్పదలచుకొనిన బండికి కుడిప్రక్క తనకుడిచేతిని పొడుగుగాచాచి చేతివెనుక భాగమునుండి ముందుభాగమువరకు గుండ్రముగా త్రిప్పుచు సిగ్నలు చూపవలెను. ఇందు వెనుక బండివారి బాధ్యతకూడ చాలవరకు వుండివున్నది. అందుచేత వెనుకబండివారు ముందు బండిని దాటిపోవునపుడు తమ నడక ఆ రోడ్డుపై యొవరి ప్రయాణమునకు రొట్టి ఆటంకము కల్పింపని విధంగా గమనించి తగిన భద్రత తీసుకుంటూ ముందునకు సాగిపోవలెను. (సశేషం)

సర్వోదయ వేదిక !

ఓటర్ల సంఘములు - అధికార స్వీకరణము

ఢిల్లీ లోక్ సభకు విజయవాడ నియోజకవర్గమునుండి

ఎన్నికకు నిలబడిన అభ్యర్థి

ఉప్పులూరి రామశాస్త్రి నాలుగవ నివేదిక.

★ గ్రామస్వరాజ్య సేవాసంఘము యొక్క సమీక్ష ★

ఢిల్లీ పార్లమెంటు (లోక్ సభ) అభ్యర్థిగా ఎన్నికలకు నిలువదలచిన ఉప్పులూరి రామ శాస్త్రిగారు రవాణా సమాచార్ సెప్టెంబరు నెల సంచికలో ప్రకటించిన ఎన్నికల ప్రణాళికను గ్రామస్వరాజ్య సేవాసంఘముయొక్క ప్రణాళికగా అంగీకరించడమైనది. ఈ ప్రణాళికలో ధాన్యం బ్యాంకులు, నూలు బ్యాంకులయొక్క ప్రసక్తి కూడా జతచేయునగును.

మానవుల అభివృద్ధికి నియమ, నిగ్రహ, సదాచార సంపత్తి అవసరము. దీనిని పెంపొందించుటకు అనువైన నియమావళిని ప్రణాళికకు జతచేయునగునని సూచించడమైనది.

పై కార్యక్రమమంతయు ఓటర్ల సంఘము యొక్క పర్యవేక్షణ క్రింద జరుగవలెనని నిర్ణయించడమైనది.

విజయవాడ బస్తీలో ఒక పేటను, ప్రక్కనున్న ఒక గ్రామమును మాదిరి పరిశోధన కొరకు తీసికొని, ఇంటింటికి తిరుగుచు వీరు చేయుచున్న కృషి ప్రశంసనీయమైయున్నది.

వీరి నియోజక వర్గములోని గ్రామ పంచాయతీలు, సమితులు, జిల్లాపరిషత్తులు, పురపాలక సంఘములు మొదలగు ఎన్నికల కూటము లన్నిటిలోను ఈ సూత్రములు ప్రవేశపెట్టి విస్తృతమైన వ్యాప్తికి కృషిచేయుటకు దీక్ష వహించుట అవసరమని అంగీకరించడమైనది.

ఈ కార్యక్రమమంతటికి పునాది శిక్షణగా గుణదల ఖద్దరు సంస్థానము, విజయవాడ గాంధి విలాస్ కార్యక్రమములను కళ, నిపుణతలతో రాణించునట్లు చేయవలెనని సూచించడమైనది.

వనరు కుదిరిన ప్రదేశములలోనెల్ల ఆంధ్ర దేశమంతట ఇదేమాదిరిగా ఎన్నికల చూపు వ్యాప్తి జరుగవలెనని ఆశించబడినది.

పై కార్యక్రమమంతయు ఆంధ్రకేసరి ప్రకాశంగారి పంథాగా గుర్తెరిగి, ఇప్పటికి ఏడు మాసములు పైనుండి నిరంతరము తోడ్పడుచున్న వారి ప్రథమ పుత్రుడు శ్రీ టంగుటూరి నరసింహారావుగారి కృషిని గుర్తించి ఆనందించడమైనది. వీరు విజయవాడలో స్థానిక కృషిని పూర్తిచేసికొని ఈ ప్రణాళికను ఆంధ్ర ప్రదేశ్

లోని నెయ్యిమంది విజ్ఞానవంతుల ఆశీర్వాద మును పొందుటకు నోచుకొనుచున్న లక్ష్య మును కొనియాడదగినది. వేంకటేశ్వరులో ఆంధ్ర కేసరి రాజకీయ గురుకులమును స్థాపించుటకు విషయమై జరుగుచున్న కృషిని ప్రశంసించ దగినది.

విజయవాడ పట్టణ ఓటర్ల సంఘాధ్యక్షుని విజ్ఞప్తి

విజయవాడ నియోజక వర్గములో రాష్ట్ర శాసన సభకు అభ్యర్థులుగా నిలబెట్టబడిన (1) శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు (2) శ్రీ శాకరపల్లి ... శ్రేష్ఠి గారు (3) శ్రీ నూతలపాటి ... లక్ష్మీరావుగారు కాంగ్రెసువారిని కోరినట్లు పత్రికలలో ప్రకటింప బడినది. స్థానిక పట్టణ కాంగ్రెసు యొక్కయు, జిల్లా యొక్కయు స్థానిక మండల కాంగ్రెసువారి మద్దతుకూడా వీరుకోరినట్లు తెలియుచున్నది.

స్వాతంత్ర్యము వచ్చిన తరువాత కొందరు నాయకులు కొంత జనగుంపును చేర్చుకుని, రాజకీయ పార్టీలుగా యేర్పడి, స్వరాజ్యము యొక్క వాస్తవ రూపమును కప్పిమరుగుపరచి, స్వరాజ్యమును అనుభవింపవలసిన ఓటర్లను వంచించి, వారిని మోసబుచ్చి, రాజకీయ అధి కారములతో అక్రమ లాభమును పొందినట్లు ఓటర్ల సంఘములు బహిరంగపరచి యుండెను. పార్టీలు ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్ట రాదనియు, అట్లా నిలబెట్టినచో ఓటర్లువారికి ఓట్లు ఇవ్వరాదనియు, విజయవాడ పట్టణ ఓటర్ల సంఘము బహిరంగముగా ఓటర్లను కోరియున్నది.

ఈ విషయములు యేవియు గమనించకుండా పైన చెప్పిన పెద్దలు ఓటర్ల సంఘముయొక్క హెచ్చరికను అతిక్రమించుట భావ్యంకాదు. వీరిచర్య అశాస్త్రీయమైనది..

కావున ఇందును గురించి స్థానిక ఓటర్ల హక్కులకు భంగకరముగా వీరు యేపని చేయ కూడదు. వీరిమీద తగున్యాయశాస్త్ర చర్యలు జరిపించుటకు కూడా యత్నములు జరుగు చున్నవి. ఇందుకు సమాధానము స్థానిక ఓటర్ల యెదుట ఇవ్వవలసినదిగా ఆ పెద్దలను ఇందు మూలముగా కోరడమైనది. సమాధానము ఇచ్చుటవారి విధిగా యెంచవలెను. ఇట్లు కోరు టకు ఓటర్లకు హక్కుగలదని వారు గుర్తించ వలెను.

ఈ విషయములు తేలేవరకు స్థానిక సంఘము లకుగాని, మండల సంఘములకుగాని చెందిన పెద్దలెవ్వరూ వీరికి వాగ్దత్తములు చేయరాదని ఇందుమూలముగ విజ్ఞప్తి చేయుచున్నాము. వీరు స్థానిక ఓటర్ల పంచాయతీకి బద్ధులయ్యే లాగు విజ్ఞానవంతులు పూనుకోవలసియున్నది.

నన్ను పార్లమెంటుకు ఎన్నుకోకపోతే! దేశమును ఆవరించే దుస్థితి.

1. వ్యక్తి కుటుంబమునకు, కుటుంబము గ్రామమునకు పంచాయతీ విధానము క్రింద ఇమిడే అవకాశములు లేక కుటుంబ విచ్ఛిత్తి యేర్పడుతుంది.

కుటుంబము-గ్రామము మానవ జీవితమునకు కోటలుగా వర్ధిల్లిన సంస్కృతి నాశనమౌతుంది.

జనాభాలో చెరిసగముగా యున్న మగ- ఆడవారి మధ్య సహజసిద్ధమైన అనుబంధములు తెగదెంపులై స్పర్ధ పెరిగిపోతుంది.

స్త్రీలకు పుట్టింటిలోను అత్తింటిలోను కాపు లేక నిస్సహాయులవుతారు. గృహస్థ జీవితం తారుమారవుతుంది.

అత్తలు, కోడండ్రమధ్య ఆదరాభిమానములు నశించిపోగలవు.

అన్నదమ్ముల మధ్య అసహనం పెంపొందుతుంది.

ఆడుబిడ్డలకు పుట్టిళ్ళలో ఆదరణ సన్నగిలుతుంది.

ఆడది అబల యని గుర్తించక ఆమెకు వుండిన రక్షణలు, కాపు లేకుండాచేసి చీకాకు పరుస్తారు.

సమవిద్యవలన స్త్రీయొక్క ప్రతిష్ఠ దెబ్బతింటుంది.

పదిహేను సంవత్సరముల లోపు బాలబాలికలకు గ్రామస్వరాజ్యశిక్షణలేక, స్వార్జితశక్తి లేనివారై కుటుంబములకు, దేశానికి బరువై పోతారు.

లోకులను పీడించుకుని తిందామనేబుద్ధి యెక్కువై పోతుంది.

గుణకుదురుతో శిక్షణ యిచ్చి పిల్లలను పెంచలేక నౌకరీలకు, మిలిటరీకి సంతానమును అప్పగించే దుస్థితి యేర్పడుతుంది.

తాముపెంచే పిల్లలయొక్క తాకిడికి తట్టుకోలేక తల్లిదండ్రులు కృంగిపోతారు.

స్త్రీ పురుషుల యొక్క సహజశక్తులు, బాలబాలికల తారతమ్యములు గుర్తింపులేక సమాన హక్కులు సమాన ఉద్యోగ అవకాశములు అనే మిషలతో కుటుంబ విచ్ఛిత్తుకు బాట యేర్పడుతుంది.

స్త్రీ పురుషులు ఒక [illegible] వెర్రి వేషభాషలు పెంచు[illegible] దుష్టకష్టజన శ్రేణి బాధ [illegible]

నియమనిగ్రహ సదా[illegible] నశించి తిరుపతి, శ్రీశై[illegible] వంటి దేవాలయ గర్భగు[illegible] అయిన స్త్రీలచే పూజా విధా[illegible]బడి స్వాతంత్ర్యోద్యమము [illegible] చే[illegible]టుంది.

ఆఖరుకు విజ్ఞానవంతు[illegible] పెరిగినప్పుడు భగవ[illegible] నిస్పృహ మాటలు [illegible]టూ మూల[illegible]లలు దాగుతారు.

చివరకు అమెరికా, ఇంగ్లండు మారణయంత్ర సామాగ్రి పెంచుకొని ఎప్పుడు నశించి పోతామోనని ప్రాణము గుప్పిటిలో పట్టుకుని భీతితో కృశించే స్థితి యేర్పడుతుంది.

2. గత పదునాలుగు సంవత్సరాలలో మన రిపబ్లిక్‌లో ప్రణాళికలు, పార్టీల పేరుతో సాగించబడిన తప్పు నడకవలన ప్రజాజీవితము అనేక విధములుగ కలుషితమై, కుత్రిమపోకడలకు దారితీసింది. ఇప్పుడు మన దేశములో సాగించుచున్న రైల్వేల అభివృద్ధివంటి కార్యక్రమములు పరిశీలిస్తే మనలను యెదుర్కొనుచున్న ప్రమాదం గోచరం కాగలదు. నన్ను ఎన్నుకోకపోతే ఈ ప్రమాదం మరింత ఘోరమవుతుంది.

ఇంగ్లీషువారి హయాములో రైళ్ళ అభివృద్ధి విధానం ఉక్కు వ్యాపారం పెంపు చేసికొనుటకున్నూ, మిలిటరీ పరిపాలనను బలిష్ఠం చేసికొనడానికిన్ని ప్రవేశపెట్టబడియుండగా, ఇండియాకు

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ విధానం గుడ్డిగా అనుసరింపబడడమేకాక, పంచాయతీ చూపు లేకుండా, పంచాయతీల ఉనికికి భంగం కలిగించే విధముగా వ్యాపార దృష్టితో దీనికి అనేక రెట్లు యెక్కువ ప్రాధాన్యత యివ్వబడింది. రైల్వేల క్రింద బోలెడంత భూమి ఆక్రమింపబడడమే కాకుండా అనేక నీటి వాగులకు అడ్డు యేర్పడుటవలన సాగు భూములు నీటిముంపుకు లోనైనవి. ఎంతోమంది జనం జీవిత కుదురుగల వృత్తులు లేకుండా, ఉత్పత్తి వినిమయముల సంబంధం లేకుండా రైల్వేలలో నౌకరులుగాను, కూలీలుగాను మార్చివేయబడ్డారు నన్ను ఎన్నుకోకపోతే ఈ పరిస్థితులు ఆలోచనకు రావు.

ఆధునిక కాలములో యెంతో అభివృద్ధిచెందినదని చెప్పబడే ఇంగ్లాండు మాదిరి దేశములలో సైతము రైల్వేలయొక్క పెంపు దేశమునకు అనర్థదాయకమనియు, నదులు కాలువల ద్వారా రోడ్డు రవాణాద్వారా, విమాన సౌకర్యములద్వారా దేశముయొక్క అవసరములు తీరగలవనియు రైల్వేల పెంపు పరిమితం చేయబడవలెననియు, రైల్వేల క్రింద ఆక్రమింపబడిన భూమి విడుదలచేయవచ్చుననియు, గుర్తించి, అట్టి అవకాశములను పరిశీలించుటకు నిపుణుల కమిటీని నియమించి యోచనలు సాగిస్తూయుండగా లక్షలకొలది గ్రామములతో కూడిన ఇండియా దేశములో, గ్రామముల యొక్క అవసరములు గుర్తించకుండా, వాటి వినాశనమునకు తోడ్పడే విధముగ రైల్వేల పెంపు జరుగుతోంది. నదులు, కాలువలు, రోడ్లు, విమానములద్వారా రవాణ సౌకర్యములు సమకూర్చి, రైల్వేల పెంపును అరికట్టి పంచాయతీ చూపుకు బలము చేకూరుద్దామనే దృష్టి లేకుండా పోయింది. నన్ను ఎన్నుకోకపోతే ఈ సమస్యలు కదలనేరవు.

కాగితపు కరెన్సీ పెంపు (ద్రవ్యోల్బణము)తో రైల్వేల అభివృద్ధివంటి కార్యక్రమాలు తలబెట్టి, కుదురు లేని జీవితముపై ప్రజలకు వ్యామోహము కల్పించి, గ్రామకుదురును చెడగొట్టి, ప్రజలను దేశదిమ్మరులవలె వ్యాపారములు, తీర్థయాత్రలు, ఉద్యోగములు, వినోద సందర్శనములు, సభలు, సమావేశములు మొదలైన ఆకర్షణలకులోనుజేసి, శాంతిని భంగపరచి మానవుల జీవితమును చీకాకుపరచుచున్నారు. రోజువారి జీతాలమీద ఆధారపడిన నౌకరులు, కూలీలు గ్రామములలో అనేక కల్లోలములకు కారకులౌచున్నారు. ఇందువల్ల గ్రామములలో పాలుదారీ విధానము నశించిపోతున్నది. నన్ను పార్లమెంటుకు ఎన్నుకోకపోతే ఈ తప్పు మార్గములు అరికట్టబడవు. ప్రజలు వీటి దుష్పరిణామాలకు లోనుగాక తప్పదు. ఈ విధముగా ఈ కలుషితమైన వాతావరణం స్థిరపడిపోయి ప్రజలు శాశ్వతముగా అస్వాతంత్ర్యమైన జీవిత విధానములో ఇరుక్కునిపోతారు.

(సశేషం)

కారుప్రయాణం కాశీమజిలీ



సీరియల్ నవల

(గతసంచిక తరువాయి)

సానుభూతి చూపటం ప్రారంభించింది. పద్మకు నిజంగా రసానుభూతి కలిగింది. గుండె పూదిపింజలా తేలిపోయింది. నరాలు బిగుసుకుపోతున్నై. ఎంతో ప్రయత్నించి స్వస్థత పొందాలని పద్మ మనసుకు తట్టింది. పట్టుదలతో తన మనస్సును స్వాధీనపరచుకోబోతుంది. ఆ ప్రయత్నంలో ఆమెకొక కథ గుర్తుకొచ్చింది.

అరుదనిపుష్పం కథ.

ఆమె మరాళగామిని అనవచ్చు. అందంలో మాత్రం యేమంత తీసిపోదు. యౌవనం కొడకున్నా వసివాడినట్లు తోస్తుంది. మనిషిలో లావు బింకం తగ్గలేదు. కళ్ళల్లో వెలుగు ప్రకాశిస్తుంది. చింపిరిగా ముంగురులు గాలికి కదలాడుతూంటే ఆ ముఖంలో మొక్కవోని తేజస్సు నవ్వులాటలాడుతూ వుంటుంది. ఇంతకీ అవిడ ఆనాటికి వివాహిత మాత్రం కాదు.

హృదయానికి కోరికలంటూ కొన్ని కొన్ని కలుగుతూవుండటం సహజం. దీనికి ఆ యా వ్యక్తి నివసించే పరిసరాల ప్రభావం సౌకర్యవగా కారణమవుతూవుంటుంది. ఎంత శక్తివంతంగా సిద్ధాంతాలను ఆచరించాలనే దృష్టితో ప్రయత్నించి ఈ ప్రభావానికి గురికాకుండ వుండాలని ఆకాంక్షించినా ఒకొక్కప్పుడు పెదవది మనస్సు మమతతో మనుగడమీద స్వారీ చేయటం, తద్వారా అనుభూతి అనే అంకెలగళ్ళలో తారుమారు లెక్కల తరహాలో జీవితం ఒడుదుడుకు నడక నడవటం గమనింపదగిన విషయం.

ఆర్థికంగా ఆమె కేకొదువ లేదనుకోవచ్చు. అవకాశాన్ని వినియోగపరచుకొని ఆమె నైతికంగాను, భౌతికంగాను సంస్కారం సంపాదింపగలిగింది. దక్షతగల నేర్పరి తన ప్రక్కన లేకున్నా లక్ష్యశుద్ధి అలవరచుకున్న అతివ కాబట్టి జీవితాన్ని అడుపాజ్జల్లోనే నడుపుకొస్తూ సంఘ సాంప్రదాయాలకు, మర్యాదలకు విఘ్నంగా ప్రవర్తించకుండా గౌరవాన్ని కుక్తను తెచ్చుకుందనే చెప్పాలి. ఈ అనుభవంవల్ల ఆమెలో ఒక రకమైన స్వేచ్ఛ, స్వాతంత్ర్యాభిలాష తనకున్న శక్తిమీద విజ్ఞానంమీద యినుమడించే ఆత్మవిశ్వాసం అప్పుడప్పుడు గోచరిస్తూవుంటాయి.

ఆమెను మరాళగామిని అనే పిలుద్దాం. వేసవికాలపు రోజులు వెళ్ళదీయడానికి ప్రణా ళిక వేస్తున్న యువతి గనుక క్షణంలో తగిన అవసరాలను జాగ్రత్త పరుచుకొని మరీ ప్రయాణమయింది. వెళ్ళేది కొత్త ప్రదేశమయినా ఒక్కతే తిరగగలనని ధీమా పొందివుండటంబట్టి సాహసంగా యితరుల దృష్టిలో గోచరించినా సులువుగానే ప్రయాణం సాగించగలిగింది. ఇతరుల మనస్తత్వాలను పోల్చుకొని చిత్రీకరించాలనుకునే వుబలాటం ఆమెలో యెక్కువగా వుంది. ప్రయాణకాలంలోకూడ వివిధ సన్నివేశాలలో ఆమె విమర్శించి పరామర్శించి తెలుసుకోవాలనే ఆకాంక్షిస్తూవుంటుంది. దారి పొడుగునా ఆమె చూడబోయే కొత్త ప్రదేశంలో కలుగబోయే అనుభూతులయొక్క ఆనందపు అవధుల్లో గుటకలు మ్రింగుతూ సాగిపోయింది. చేతిలో కెమేరాతో ఈ విచిత్ర జగత్తును చిత్రజగత్తులో బిగించివేస్తూ తనకున్న అవకాశాన్ని సదవకాశంగా మార్చుకోవాలని ప్రయత్నాలు చేసింది. దారిలో కలిసే అనేక రకాలైన మిత్రులతో తాదాత్మ్యత పొందకుండాను, సాంప్రదాయ విరుద్ధంగా ప్రవర్తించకుండాను సాగి యెట్టకేలకు చేరుకుంది మహాపట్టణం.

సృష్టికే వ్యాఖ్యానం వ్రాసినట్లు సౌందర్యానికి రంగులు దిద్దినట్లు పరిమళానికి ఘుమాయింపు కూర్చినట్లు రసద్రవ్యాలకు రసమయత కల్పించినట్లు ఆ మహానగరం ప్రకృతి విచిత్రాలన్నింటిని పుణికి పుచ్చుకొని వినోద యాత్రికులకు విశ్రాంతి నిచ్చుటకు విజ్ఞానాన్ని అందిస్తూ వినోదాన్ని సమకూరుస్తూ జీవితమంతా అక్కడే వెళ్ళదీయాలని వుబలాటాన్ని కల్పిస్తోంది.

మరాళగామిని ఆ మహాపట్టణంచేరి ఆవూరికల్లా పేరుబడ్డ ఒక మంచివసతికల హోటల్లో బసచేసింది. ఆమె అనుదినం వున్నంతలో ముస్తాబై పట్టణాన్ని చూట్టానికని వెళ్ళివచ్చేది. అనేక చిత్రాలు తన కెమేరాద్వారా సేకరించి యెంతగా తాను విశ్రాంతి కోరుకుందో ఈ వేసవికాలపు రోజుల్లో ఆమెకంత విశ్రాంతి లేకుండా చేసుకుంది. దానికి ముఖ్యమైన కారణం అన్ని సౌఖ్యాలమధ్య ఆమె మనస్సు ఏదో చెప్పరాని ఆందోళనతో కొరతను కనబరుస్తూ వుంది.

ఆమె నివాసాని కేర్పరచుకున్న భవనం అతి విశాలమయింది. విశ్రాంతికి పెరటితోటలు బాల్కనీలు, పూలకుండ్లు, నీడచెట్లు, స్వచ్ఛమైన గాలి, భవనానికి ప్రక్కనే ప్రవహించే సెలయేళ్ళు, ఆ సెలయేటిలోని నల్లటి నీళ్ళు నీటిపైనుండి వచ్చేగాలి, అలలు, వాని యొక్క మెత్తదనం, మెల్లని నడక. తెంపరితనం- వీటి మధ్య యువ్వనియైన ఆ మరాళగామిని ఆనందాన్ని పొందలేక ఆరాటంతో వుందంటే ఈ భౌతిక సౌఖ్యాల కతీతమైన మానసిక సౌఖ్యమేదో తపించివుండాలి.

ఆ పట్టణ ప్రాంతంలో అడుగడుగుకు ప్రేమ పొంగి తొంగి పరవశించి రచించే పద్ధతులు యెన్నో దర్పంగా గోచరిస్తూవున్నాయి. కాలు

కొక్కిట బట్టిన నవ్వులను ఒక్కసారి వెళ్ళగ్రక్కుతుంటే ఎంతో సమానంగా కూర్చున్న ఆమె మనస్సైనా మందహాసం చేయాలని మనసు కలుగుతూవుంటుంది. సృష్టి రహస్యానికి కారణంగా జంటల వెంట మింటి కెగసి నట్లు అనుభూతి అంచులు అవధులు దాటి అనంతాన్ని కదలిస్తూ కొత్త కొమ్మలను కింకార కోయిల్లు ప్రకాశిస్తుంటే ఆర్ద్రమైన హృదయానికి వయసుమాట మరచిపోయి జీవితం నీడలా వెలిసిపోతూంది. ముగ్ధమైన జీవిత మాధుర్యం కోసం సాంప్రదాయం కోసం ఎదురుచూడకుండా ఈ వ్యక్తి వుంటే ఆ పరిస్థితుల్లో. పిల్లలు సయితం తమ తమ భవిష్యత్తును ఈ మధురానుభూతుల్లో మెల్లమెల్లగా మొదిలివేస్తుంటాయి.

మరాళగామిని మనస్సు విశేషాలను గమనిస్తూ మౌనంగా వుండలేకపోయింది. అది ఉచ్ఛ్వాస, నిశ్వాసలలో సాగబడి లాగబడి చెరిగి కోరికై కూర్చున్నది. ఆవిడ ఆలోచించ సాగింది. చెక్కిలిని చేయిచేర్చి చక్కని ప్రకృతి వంక చుక్కలాగా చూచింది. (సశేషం)

విజయవాడ పట్టణంలో రవాణా రంగంలో పురోభివృద్ధి సూచకంగా "లాంబ్రెట్టా క్లబ్" ఒకటి ఈమధ్య ఏర్పాటయింది. లాంబ్రెట్టా స్కూటర్ల ఏజెన్సీ [illegible] & సన్సు వారి ఆవరణలో ది 24-9-61 న ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ గారు శ్రీ [illegible] సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ మేనేజరుగా వున్న శ్రీ [illegible] అధ్యక్షతన లాంబ్రెట్టా క్లబ్ అనే సంస్థను ప్రారంభించారు.

టైర్ల కొరత - నివారణ చర్యలు

ఈనాడు స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్ వారి వద్ద సుమారు 30 వేల జతలు టైర్లుగలవు. స్టేట్ ట్రాన్సుపోర్టు అండర్ టేకింగ్ సంస్థలు, ట్రాన్సుపోర్టు కోఆపరేటివ్ సంస్థలు, 30 మోటారు ట్రాన్సుపోర్టు బండ్లుగల ఫ్లీటు ఓనర్లు తమ అవసరమైనంత టైర్ల అవసరాలకు చీఫ్ కంట్రోలరు ఆఫ్ ఇంపోర్ట్సు అండ్ ఎక్సుపోర్ట్సు, న్యూఢిల్లీ వారికి వ్రాసి లైసెన్సు పొంది ఈ విధమైన ఏర్పాటుగల కేంద్రాలనుండి తమకు కావలసిన టైర్లను పొందవచ్చును.

ప్రభుత్వం టైర్ల కొరత తగ్గించేందుకు స్టేటు ట్రేడింగ్ కార్పొరేషన్లో టైర్ల నిల్వ ఏర్పాటు చేయడమే కాకుండా, మన దేశంలో తయారైన టైర్ల సరఫరా కాగితగా చేయిస్తూ, ఫ్లీటు ఓనర్లకు నేరుగా సప్లై చేసే సావకాశం కల్పించి కొరత లేకుండా చేయుటానికి కృషి చేస్తున్నారు.

1961 ఆగస్టు 29 న క్రొత్త ఢిల్లీలో భువనేశ్వరమందు పెట్రోలియం శుద్ధిచేయు ఇండో-ఇటాలియన్ కార్పొరేషను వారివల్ల స్థాపింపబడునట్టి ఫ్యాక్టరీ నెలకొల్పుటకై ఒడంబడికలు చేయుట. శ్రీ కె. డి. మాళవ్యా, [illegible] శ్రీ [illegible] —

శ్రీ వేంకటేశ్వర మోటారు ట్రాన్సుపోర్ట్సు (రిజిష్టర్డు) గోపాలరెడ్డి రోడ్డు, విజయవాడ-2



తే 30-8-1961 న విజయవాడలో శ్రీ వెంకటేశ్వర ట్రాన్సుపోర్ట్సు పేర కొంతమంది వ్యాపార ప్రముఖులు ఒక సంస్థను యేర్పాటు చేసుకున్నారు. ప్రజల సౌకర్యార్థం సరుకుల రవాణా సులువుగా సాగేందుకు సహకార పద్ధతులు సదా వాంఛనీయము. ఈ సూత్రాన్ని ఆధారంగా చేసుకొని యేర్పాటైన శ్రీ వెంకటేశ్వర ట్రాన్సుపోర్ట్సు కంపెనీని శ్రీ తోట సత్యనారాయణగారు (జనరల్ మేనేజరు ఆఫ్ బాడిగ శేషగిరిరావు & సన్సు, బాడిగ శేషగిరిరావు కంపెనీలు) ఓపెన్ చేశారు. ఈ వుత్సవానికి బాడిగ శేషగిరిరావు & సన్సు బెజవాడవారి వర్క్సు మేనేజరు ఆర్. వి. రామన్‌గారు, ఫైర్ స్టోను టైర్ అండ్ కంపెనీ (టెరిటరీ మేనేజర్) శ్రీ పి. యస్. నాయుడు (జూనియర్) గారు ఏమ్కో బ్యాటరీస్ ర్రిప్రెజంటేటివ్ శ్రీ కె. సి. సంతానంగారు మద్రాసు రబ్బరు కంపెనీ మేనేజరు శ్రీ వి. వి. ఫిలిప్సుగారు రవాణా సమాచార్ ఎడిటర్ శ్రీ జిల్లేపల్లి భాస్కరరావు బి. ఏ. గారు శ్రీ ఇ. వి. రాజరత్నశర్మగారు పాల్గొన్నారు.

శ్రీయుతులు కొడాలి రామయ్యగారు, మిక్కిలినేని వెంకటేశ్వరరావుగారు, మండవ సంజీవరావుగారు, బి. యస్ సి. (ఎ. జి.), జొన్నల వనమాలరావుగారు, ఎ. రాధాకృష్ణగారు కూడ హాజరైనారు.

కె. ఆర్. అండ్ సన్సు ఆటోమోటివ్ ఇంజనీర్సు ప్రొ:- శ్రీ కె. ఆర్. రామమోహనరావు ఆధ్వర్యాన మండవ పూర్ణచంద్రరావుగారు, కొడాలి రామకోటేశ్వరరావుగారు, రాధాకృష్ణమూర్తిగారు అతిథులకు అల్పాహారవిందు యేర్పాటు చేశారు. శ్రీ వెంకటేశ్వర ట్రాన్సుపోర్ట్సు వారిచేత బెంజిలారీలు ఆంధ్రరాష్ట్ర మంతటను మద్రాసు మైసూరు రాష్ట్రములలోను సరకుల రవాణాకొరకు వినియోగింపబడి ప్రజాసేవ పరమార్థంగా సౌష్ఠవమైన వ్యాపార సిద్ధాంతాన్ని అవశ్యప్రాయంగా నడపాలని చేయబడే కృషికి యిది శుభస్కరమైన నాందిగా చెప్పవచ్చును.

లేఖలు

అర్యా!

మనరాష్ట్రములో, టాక్సు సర్‌ఛార్జీలు మోటారు బండ్లపైన చెల్లించిన వాటికి చలానాలు, ఏకారణముచేతనైనా పోగొట్టుకొనిన వాటికి బదులు తాలూకా ట్రెజరీ వారు యిచ్చు సర్టిఫికేట్ ఆఫ్ క్రెడిట్‌లను, R. T. O. ఆఫీసులో దాఖలు చేసుకొని టాక్సు బిళ్ళ యిచ్చుటకు వీలులేదని చెప్పుచున్నారు. యీ విషయములో అందరు ఓనర్లుకు చాల యిబ్బందికరముగాను, ఆందోళనకరముగాను వున్నది యిట్లా వుత్తర్వులు యిచ్చుటలో ఒరిజనల్ చలానానూ మరియొకచోట మరియొక బండికి వుపయోగించుకొను అవకాశము గలదని వుద్దేశ్యము. కాని చలానాలో ఓనరుపేరు, వూరు, ఎందుకుగా, ఏ బండిమీద, ఏ నెలకు అను విషయములు పూర్తిగా వ్రాసి యుండును. అటువంటి అప్పుడు, వాటిని యితర ఆఫీసులలో ఎట్లు దాఖలుచేయ వీలగును. దాఖలు చేసినను, ఆ చలానాలమీద బిళ్లలు యిచ్చుట ఎట్లా వీలగును. మరియు చలానాలు కట్టగానే ట్రెజరు యినస్పెక్టర్లు ప్రతిమాసము ట్రెజరీలలోని జమలను వారివద్దవున్న రిజిష్టరులో వ్రాసుకొనుచున్నారు. దానినిబట్టి ఆఫీసులో D. C. B. రిజిష్టరులో నమోదు చేయబడుచున్నవి. వాటిని ఆధారముగా తీసుకొని అయినా యీ Certificate of credits వప్పుకొని, బిళ్ళలు యిచ్చిన బాగుండును. అట్లు లేనినాడు, యిప్పుడు చలానాలు మూడు triplicate లో వ్రాయుచున్నందున, ఒకటి R. T. O. ఆఫీసుకు వస్తున్నందున, దానిని చూచుకొనియైనా బిళ్ళలు యివ్వవచ్చును. కాని అధికారులు గమనించి వారు యిచ్చిన వుత్తర్వును మార్చి certificate of credits వప్పుకొను లాగున వుత్తర్వులు యిప్పించ కోరుచున్నాము.

ఇట్లు,

శక్రెటరీ,

నెల్లూరు లారీ ఓనర్సు అసోసియేషన్.

యస్. యం. అబ్దుల్ హక్ సాహెబ్ అండ్ (బ్రదర్స్).

శ్రీ యస్. యమ్. ఏ. ఖుద్దూస్.

వీరు వ్యాపారాభివృద్ధి నిమిత్తం పాశ్చాత్య దేశాలు పర్యటించటానికి 27-9-61 విజయవాడ నుండి బయలు దేరి 30-9-61 న బొంబాయిలో విమానంపై ఇటలీకి వెళ్ళినారు.

విజయవాడ లాంబ్రెట్టా క్లబ్ ప్రారంభోత్సవము

మెసర్స్ యస్. యమ్. అబ్దుల్ హాక్ సాహెబ్ అండ్ బ్రదర్స్ కంపెనీ ఆవరణలో ఆంధ్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ ఉపాధ్యక్షులు శ్రీ జి. యస్. రాజు లాంబ్రెట్టా క్లబ్ కు ప్రారంభోత్సవము చేశారు. ఆ సభకు సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ యిండియా ఏజంట్ శ్రీ కె. వెంకటేశ్వరన్ అధ్యక్షత వహించారు. అధికార్లు, డాక్టర్లు వ్యాపారస్థులు మరితర ప్రముఖులు హాజరైనారు. క్లబ్ జనరల్ సెక్రెటరి శ్రీ జి. వెంకోజీ రావు తమ ఆహ్వానపు వుపన్యాసములో క్లబ్ యేర్పాటును, దాని ప్రయోజనములు పేర్కొన్నారు. యీ సమావేశములో శ్రీయుతులు శ్రీ యస్. అంజనేయులుపంతులు, డా॥ టి. అంజనేయ శర్మ, రామచంద్రప్రభు (రీజనల్ సర్వీస్ రిప్రెజెంటేటివ్ ఆఫ్ ఆటోమొబైల్ ప్రోడక్ట్స్ ఆఫ్ యిండియా లిమిటెడ్, బొంబె) మరియు యితర ప్రముఖులు మాట్లాడిరి. జాయింట్ సెక్రెటరి రామకృష్ణారావు అభిమానులు పంపిన అభినందనలు చదివారు.

తదనంతరము అల్పాహార విందు జరిగింది.

అతిథులకు క్లబ్ ప్రెసిడెంట్ జనాబ్ S. M. A. ఖుద్దూస్ కృతజ్ఞతాభివందనలు తెలియ జేశారు.

YOUNGSTERS ASSOCIATION VIJAYAWADA-2.

యీ నెల 15 వ తేదీన శుక్రవారం రాత్రి 9-30 లకు విజయవాడ షహెన్షా మహల్‌లో యంగ్‌స్టర్స్ ఎసోసియేషన్ సంస్థ నాటకశాఖ వారు "తాంబూలాలు, వాపస్' అను రెండు నాటికలు విజయవంతముగా ప్రదర్శించిరి. యిందు రాజ పురుషోత్తం జి. సి. ఆచారి, పాండురంగారావు, శర్మ, నాగభూషణం, సుబ్బారావు, రామచంద్రరావు, వెంకటలింగం తదితరులు కడు సమర్ధవంతంగా నటించిరి. అనంతరం కళాకారుల కోరికపై ఉయ్యూరు శ్రీ రవి కళానికేతన్ అధ్యక్షుడు శ్రీ తంగిరాల వెంకట శివరామకృష్ణ ప్రసాద్ గారు నటపరిచయం గావించి కళాకారులను ఆశీర్వదించి, నేటి సినీ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు జీవిత భవిష్యత్తుకు నాందిపలికిన ఆయన చిన్నతనపు నాటక నటనానుభవములను వివరించి నటులను ఉత్తమ కళాకారులగునట్లునూ, సినిమానటులు కావలెననీ అందుకై ఉత్తమ నాటికలు ప్రదర్శింప ప్రోత్సహించిరి. పిమ్మట కార్యదర్శి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది.



తే 31-3-61 నాటికి భారత ప్రభుత్వము కేంద్ర పరంగా పారిశ్రామిక రంగంలో 605 కోట్ల రూపాయలు వెచ్చించింది.

♦ ♦ ♦ ♦

ఆంధ్ర రాష్ట్ర రవాణా సంఘమునకు శ్రీ డి. డి. సూరి గారి స్థానే శ్రీ కె. శ్రీనివాసన్‌గారు మెంబరుగా నియమితులైనారు.

♦ ♦ ♦ ♦

ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషను బోర్డు ఆఫ్ డైరెక్టర్సు సంస్థలో రోడ్డు రవాణా ట్రాన్సు పోర్టు కమీషనుగారు ఎక్సు ఆఫీషియో మెంబరుగా 5-8-61 నుండి మూడు సంవత్సరములవరకు నియమితులైనారు.

♦ ♦ ♦ ♦

నెల్లూరు-బొంబే రోడ్డును 155/3 మైలునుండి మద్రాసు కడపరోడ్డు 34/2 మైలునుండి స్టేట్ రోడ్డుగా నిర్ణయించినట్లు మద్రాసు రవాణా సూత్రావళికి అనుబంధింపబడింది.

♦ ♦ ♦ ♦

ఆంధ్రప్రదేశ్‌లో రిజిస్టరయిన టాక్సీలు, ఆటో రిక్షాలకు అద్దెరేట్లు సవరింపబడినవి. రాష్ట్రమంతట ఆటోరిక్షాలకు గంటకు 25 నయాపైసలు. (ప్రతి ప్రయాణానికి 37 నయాపైసలు తక్కువ కాకుండ) వెయిటింగ్ చార్జీలు ప్రతి పదినిముషాలకు 6 నయాపైసలు. రాష్ట్రమంతట పెద్ద టాక్సీలకు గంటకు 50 నయాపైసలు (కనీస పరిమితి 63 నయాపైసలు) వెయిటింగ్ చార్జీలు ప్రతిపది నిముషాలకు 13 నయాపైసలు. పెద్దపట్టణములలో మునిసిపల్ పరిహద్దులలో పెద్దటాక్సీలకు మైలుకు 63 నయాపైసలు, మునిసిపల్ పరిహద్దుల కవతల మైలుకు 75 నయాపైసలు మునిసిపల్ పరిహద్దుల కవతల వెయిటింగ్ చార్జీలు గంటకు 1-50 న. పై.

♦ ♦ ♦ ♦

కేంద్రరవాణామంత్రి డాక్టరు సుబ్బరాయన్ తన దక్షిణదేశయాత్రలో ఈ విధంగా తెలియజేశారు. (1) ప్రతిరాష్ట్రంవారు తగినంత త్వరలో లోగడ బస్సులు నడిపే యజమానులకు నష్టపరిహారం వగైరాలు చెల్లింపకుండానే వారిని షేర్ హోల్డరుగా చేర్చుకుంటూ రోడ్డు కార్పొరేషన్ సంస్థలు దేశమంతటా వ్యాప్తంకావటం అత్యవసరము, లాభదాయకము అన్నారు.

♦ ♦ ♦ ♦

దక్షిణ భారతదేశంలో విమాన సర్వీసుల అభివృద్ధిని గురించి మాట్లాడుతూ ప్రస్తుతం చాలినన్ని విమానాలు లేకపోవడం మన ఈ కార్యక్రమం కుంటువడిందని వైమానిక సంస్థవారు 5 క్రొత్తవిమానాలను కొంటానికి ప్రయత్నం చేస్తున్నారని తెలియజేశారు. కోజికోడ్‌లో విమానాశ్రయం నెలకొల్పడానికి బిర్లాకు అనుమతి నివ్వడానికి ప్రభుత్వం ఆలోచిస్తుందని చెప్పేశారు.

♦ ♦ ♦ ♦

గుంటూరుజిల్లా బస్సులు మూడవదశలో గుంటూరు జిల్లాలో 14 రూట్లమీద కార్పొరేషన్ బస్సులు నడపటానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొదటిదశలో 8 రూట్ల మీద మాత్రమే కార్పొరేషను బస్సులు నడపగలిగారు. రెండవదశలో మరి 5 రూట్లు స్వాధీనపరచుకున్నారు. ఇక మూడవదశ సాగబోతూవుంది. చీరాల, రేపల్లె, తెనాలి పట్టణాలలో క్రొత్తడిపోలు తెరవబోతున్నారు. 27 రూట్లలో 106 బస్సులు నడుపుతారు. బస్సు టైంటేబుల్సు ప్రజల కుచితంగా పంచిపెడతారు.

♦ ♦ ♦ ♦

భద్రాచలంనుండి విజయవాడ వచ్చే బస్సు గొమ్మూరు వద్ద 6-30 గంటలకు చేరే లాంచీసర్వీసు చూసుకోకుండా 6-00 గంటలకే రావడం మన భద్రాచలం యాత్రికులు యిబ్బందులు పడుతున్నారని 6 గంటలకు భద్రాచలంలో బయల్దేరేలాంచీ 6-30కుగాని గొమ్మూరు చేరదని కార్పొరేషనువారు ప్రజాసౌకర్యంకొరకే ఈ బస్సును నడుప

వరకే 6-30 గం|| గొమ్మూరునుండి బయల్దేరే యేర్పాటు వెంటనే కలుగజేయాలని ప్రయాణీకులు కోరుతున్నారు.

♦ ♦ ♦

యిటీవల ఆంధ్రశాఖ టెలిగ్రాఫ్ శాఖ డైరెక్టర్ గుంటూరు రోటరీ క్లబ్‌లో మాట్లాడుతూ టెలిగ్రాఫ్ టెలిఫోన్ శాఖలలో ఆధునిక పద్ధతులు ప్రవేశ పెట్టే ఆలోచన కలదని, పట్టణాలమధ్య డైరెక్టు డైలింగ్ పద్ధతి దేశమంతట అమలు జరపబడగలదని అన్నారు.

♦ ♦ ♦ ♦

ఆగష్టు 1 వ తేదినుండి మంగళూరు బస్సు ప్రయాణాలు చార్జీలు పెంచినందుకు నిరసనగా కొందరు వాలంటీర్లు ఆందోళన జరుపగ, వారిని స్థానిక పోలీసు అరెస్టు చేశారు.

♦ ♦ ♦ ♦

కొన్నిరోజులుగ ఆగిపోయిన విజయవాడ తిరుపతి ఎక్స్‌ప్రెస్ బస్సులు తిరిగి సెప్టెంబరు 9 వ తేదినుండి రాకపోకలు ప్రారంభమైనవి. విజయవాడలోను తిరుపతిలోను గూడ ఉదయం ఆరుగంటలకు బయలుదేరి సాయంకాలమునకు గమ్యస్థానము చేరతవి.

♦ ♦ ♦ ♦

కార్పొరేషన్ యేర్పాటు చేయుటవలన ప్రయోజనమేమి యుండదని, అంచలవారీగానే బస్సులు జాతీయముచేసి, వాటి అభివృద్ధికి కృషిజరిగేటట్లు చేయాలని ఒరిస్సా మంత్రివర్గము నిశ్చయించుకుంది.

♦ ♦ ♦ ♦

ఇటీవల లోక్‌సభలో పలువురు సభ్యులు వాగన్ల కొరతవలన వరంగల్ కర్మాగారంనుంచి ఎరువుల రవాణాకు అవరోధన కల్గుతుందని వివరించిన సందర్భములో స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రకటనలో రైల్వే వాగన్ల కొరతవైవచ్చే ఫిర్యాదులను పరిశీలించి, ప్రభుత్వానికి సిఫార్సుల చేసేనిమిత్తము ముగ్గురు పార్లమెంట్ సభ్యులతో ఒక సంఘము యేర్పాటు చేసినట్లు వెల్లడించారు.

ఆ ప్రాంత సర్వీస్ ప్రభుత్వము, రాష్ట్రప్రభుత్వ సమ్మతిలో [illegible] అధికార సభ్యులను, ఒక అనధికార సభ్యునితోను స్టేట్ ట్రాన్స్‌పోర్టు అథారిటీని యేర్పాటు చేశారు. అదే [illegible] జిల్లాల రీజనల్ ట్రాన్స్‌పోర్టు అథారిటీకి [illegible] అధికార సభ్యులుగాక ఒక అనధికార సభ్యునికి [illegible] స్థానం కల్పించారు. స్టేట్ ట్రాన్స్‌పోర్టు అథారిటీ [illegible] అనధికార సభ్యునిగ శ్రీ కె. యల్. యన్. [illegible] నియమించారు.

♦ ♦ ♦ ♦

ఆ [illegible] సర్కిల్ క్రింద అన్ని [illegible] [illegible] 800 మంది వున్నారు. వారిలో 25 [illegible] భవన నిర్మాణం జరుగుతున్నయ్యి. తృతీయ [illegible] 350 యిళ్ళను [illegible] దలచినట్లు పోస్టుమాస్టరు జనరల్ శ్రీ మార్కస్ [illegible] ంచారు.

♦ ♦ ♦

[illegible] ఆంధ్రప్రదేశ్ రైస్ మిల్లర్లు, దక్షిణరైల్వే జనరల్ మేనేజర్ శ్రీ హెచ్. డి సింగ్ మరి యితర రైల్వే ఉన్నతాధికారుల గౌరవార్థము విందుచేసిన సందర్భములో శ్రీ సింగ్ మాట్లాడుతూ విజయవాడ డివిజన్‌లోని మీటర్ గేజ్ [illegible] బ్రాడ్‌గేజ్‌లుగా మార్చడంలోను, మద్రాస్-వాల్తేరులమధ్య రెండవలైను పూర్తియగునంత వరకు రైళ్ళపై బియ్యం రవాణాకు కొంతచిక్కులు కలిగి సర్దుబాటు చేసుకుంటే, తర్వాత సులభరవాణా యేర్పాటు కాగలదని స్పష్టపరచారు.

♦ ♦ ♦ ♦

హైదరాబాద్ సమీపంలోనున్న దిండిగల్‌నందు రు 15 కోట్లు వెచ్చించి ఒక వైమానిక శిక్షణ కళాశాలను నెలకొల్పడానికి కేంద్రప్రభుత్వము నిర్ణయించిందని ముఖ్యమంత్రి శ్రీ. సంజీవయ్య వెల్లడించారు. దానికిగాను 11 వేల ఎకరాల భూమి సర్వేచేయుటం జరుగుతుందన్నారు.

THE PREMIER INSURANCE CO., LTL

O. MADRAS DIVISIONAL OFFICE: KAKINADA (A. P.,

BRANCH OFFICE: VIJAYAWADA

INDIA'S FOREMOST MOTOR INSURANCE COMPANY

FOR

1. Competitive Rates
2. Exclusive Benefit
3. Personal Sevrice
4. Generous Settlement

For Motor Insurance & Agency Terms Contact:

R. RANGA RAO, DIVISIONAL MANAGER,

THE PREMIER INSURANCE CO., LTD.,

MOSQUE SIDE, MAIN ROAD

KAKINADA.

Grams : "PREMLIFE" Phone : 129 Office
242 Residence

Phone : 1259 Grams : "PRECISI

పాత నాజిల్సుకు బ్యేక్‌లీక్ తక్కువగా నున్నయెడల వానిని గ్రయిం
చేసినచో క్రొత్తవానితో సమానముగా పనిచేయును.

ఆధునిక యంత్రములతో డీసెల్ పంపులు పవర్
కేలిబ్రేషన్ నాజిల్సు రీకండిషన్ చేయు ఒకే ఒక సంస్థ

దుర్గా డీసెల్ హౌస్

(రిజిష్టర్డ్)

గోపాలరెడ్డిరోడ్డు : : గవర్నరుపేట

విజయవాడ-2

BEZWADA MOTOR STORES

VIJAYAWADA.

Service is our Speciality

AUTHORISED DEALERS FOR

DODGE CARS & TRUCKS

FOR WHOLE OF ANDHRA AREA

We also Represent for Standard Cars

For Krishna & West Godavary Districts

and

For Perkins Engines

and

Spare Parts

For Krishna, West Godavary & East Godavary Districts

All Spare Parts Accessories are Also Available

Sub-Dealers :

SREE VENKATARATNA MOTOR STORES,

Main Road, KAKINADA.

Perkins Stockists & Sub-Dealers for DODGE CARS & TRUCKS

★

ANDHRA AUTOMOBILE WORKS, CUDDAPAH,

Sub-Dealers: FOR DODGE CARS & TRUCKS.

[illegible], Printed and Published by J. Bhaskara Rao, Ravaana Samaachar, Congress Office Road, Vijayawada-2 and Printed at Graama Swarajya Press, Vza-2

Wrapper Printed at Sri Sarada Press, VIJAYAWADA-2